**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**
**ANDHRA PRADESH COMMITTEE**
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

**25 మార్చి, 2022.**

**శ్రీయుత వై.యస్.జగన్మోహన్ రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, ముఖ్యమంత్రిగారికి వ్రాసిన లేఖను ప్రచురణార్ధం పంపుతున్నాం. **– ఆర్.రాఘవేంద్ర, రాష్ట్ర కార్యాలయం తరపున**

**విషయం : ఆగస్టు 15న యావజ్జీవ ఖైదీల విడుదలకు ఎంపిక ప్రక్రియ చేపట్టాలని కోరుతూ....**

**ఆర్యా!**

ప్రతి సంవత్సరం ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం రోజున యావజ్జీవ కారాగార శిక్ష అనుభవిస్తున్న ఖైదీలలో కొద్ది మందిని ఎంపిక చేసి కొన్ని షరతులతో విడుదల చేసే సంప్రదాయం ఉన్నది. కాగా ఈ అంశానికి సంబంధించి సుప్రీం కోర్టు పూర్తి వివరాలతో కూడిన గైడ్‌లైన్స్ **జి.వో.ఎం.ఎస్. నంబర్ 91ను** గత సంవత్సరం 16.8.2021తేదీన రాష్ట్ర ప్రభుత్వానికి, జైళ్ళ శాఖకు పంపి ఉన్నది. అయితే ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ఆ ప్రక్రియను ప్రారంభించలేదు.

దీని వల్ల విడుదలకు అవకాశం ఉన్న వ్యక్తులు 8 నెలల నుండి జైళ్ళలోనే మగ్గుతున్నారు. నేరపూరిత ప్రవృత్తి లేనివారికి సమాజంలో భాగం కావడానికి మరో అవకాశం ఇవ్వడం అవసరం. కనుక మీరు ఈ అంశాన్ని పరిశీలించి ఖైదీల ఎంపిక ప్రక్రియ చేపట్టేందుకు తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. దాంతోపాటు సుప్రీం కోర్టు గైడ్‌లైన్స్ ఆధారంగా ఖైదీల ఎంపిక పారదర్శకంగా జరిగేలా తగు జాగ్రత్తలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి